TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 259 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.15.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## కులవ్యవస్థను నిర్మూలించడం ఎలా?

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఈ ఏప్రిల్ 14న డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతిని దేశవ్యాప్తంగా ఒక పండుగలాగా జరుపుకుంటారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేయడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించు కోవడం పరిపాటి. ప్రభుత్వయంత్రాంగం కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అంబేద్కర్ లక్ష్యాలని, ఆశయాలని ముందుకు తీసుకపోదామని ప్రతిజ్ఞలు కూడా చేస్తుంది. అంబేద్కర్‌కు నిజమైన నివాళి ఇవ్వట మంటే, ఆశయాలని సాధిస్తామని ప్రతిజ్ఞ చేయట మంటే కుల నిర్మూలన కార్యక్రమాన్ని భుజాన వేసుకోవటమే. ఆయన జీవితాంతం పోరాడింది భారతీయ సమాజంలోని కుల వివక్షతతో, పేదరికంతో, అవమానాలతో జీవనాన్ని కొనసాగించిన బడుగు బలహీన వర్గాల గురించే. భారతీయ సమాజంలో ప్రత్యేకించి హిందూమతంలో ఉన్న అమానుషమైన కుల వ్యవస్థను రద్దు చేయాలని నిర్మూలించాలని జీవితాంతం కృషి చేశాడు. హిందూమతంలో ఉన్న అంటరానితనం భారతీయ సమాజాన్ని ముందుకు పోకుండా చేస్తుందని, బాధలు పడేవారంతా ఐక్యం కాకుండా అడ్డుపడు తుందనే నిర్ణయానికి వచ్చాడు. ఈ సమాజం మారకుండా అడ్డుపడే కలలు కులవ్యవస్థ కూడా ఒక ప్రధానమైనదని ఆయన సిద్ధాంతరీకరించాడు. ఆయన రాసిన చారిత్రాత్మక పుస్తకం "కుల నిర్మూలన"లో ఇది ప్రతిబింబిస్తుంది.

ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో కులాన్ని రద్దు చేయడమెలా? నిషేధించడమెలా? అనే చర్చలు విపరీతంగా జరుగుతున్నాయి. ఈ చర్చలకు నేపథ్యం సుప్రీంకోర్టు క్రిస్టియన్స్‌గా మారిన దళితులకి ప్రభుత్వమిచ్చే సౌకర్యాలు వర్తించవని తీర్పు చెప్పటమే. దీనిపై దళిత నాయకుల ప్రెస్‌మీట్, బ్రాహ్మణుల జోక్యం, దీనిపై చర్చోపచర్చలు సోషల్‌మీడియాలో ఊపందు కున్నాయి. అసలు అంబేద్కర్ కులాన్ని నిర్మూలించడానికి ఏం చెప్పాడు? అన్నది ఈ సందర్భంగా చరించాల్సిన అంశం.

భారతీయ సమాజంలో, ప్రపంచంలో అనేక రకాల రుగ్మతలున్నాయి. వాటికితోడు దేశంలో అదనంగా ఒక జఠిలమైన కులవ్యవస్థ వుంది. కులం పుట్టినప్పుడు వస్తుంది. చచ్చినాపోదు. మతం మార్చుకోవచ్చు, వర్గం మార్చుకోవచ్చు, ప్రాంతం మార్చుకోవచ్చు, భాష మార్చుకోవచ్చు, వృత్తి మార్చుకోవచ్చు. కానీ, మార్చుకో లేనిది కులమొక్కటే. మతం మారితే కులం మారదు. దళితుడు బ్రాహ్మణుడు కాలేడు. దళిత హిందూ అయినా, దళిత క్రైస్తవుడైనా, దళిత బౌద్ధుడైనా, దళిత ముస్లిం అయినా సమాజం చూసే చూపు ఒకే రీతిగానే ఉంటుంది. మతాలు మారినంత మాత్రాన సామాజిక హోదాలు మారవు. కులాలున్నంతకాలం ఈ పరిస్థితుల్లో గుణాత్మకమైన మార్పురాదు. కులాలున్నంతకాలం కుల విపక్ష ఉంటుంది. వివక్ష ఉన్నంతకాలం సమాజంలో కులాల మధ్య స్పర్ధలు, ఘర్షణలుంటాయి.

కులవ్యవస్థ ఉన్నంతకాలం వివిధ కులాలలో ఉన్న శ్రామిక వర్గాల మధ్య ఐక్యత అంత సులభం కాదు. ఈ కులవ్యవస్థ యొక్క ప్రభావం ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలపై విస్తృతంగా ఉంది. ఇది భారత సమాజ పురోగమ నానికి ఆటంకంగా ఉంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే అనేక రంగాలలో వెనుకబడటానికి ఇదే ఒక ప్రధాన కారణం. కులాలుండొద్దని చెప్పని వారుండరు. కులాలు అంతం కావాలని అందరు బహిరంగంగా చెబుతుంటారు. కానీ, నూటికి తొంభైతొమ్మిది మంది కులాలని ఆచరిస్తుం టారు. ఎంత చదువు చదివినా కుల ఆచారాలు, సంప్రదా యాలు, కట్టుబాట్లను ఎదిరించలేక పోతున్నారు.

మూడు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ అమానుష కులవ్యవస్థ ఇంతకాలం ఉండటా నికి, ప్రస్తుతం కొనసాగటానికి, భవిష్యత్తులో నిలిచి ఉండటానికి కారణం ఏమిటో ఆలోచిం చాల్సిన అవసరమెంతో ఉన్నది. సామాజిక శాస్త్ర వేత్తల పరిశోధనలలో తేలుతున్నది ఏమిటంటే కులానికి మూలం వివాహ వ్యవస్థయేనని. ఎవరు ఏ కులములో పుడితే ఆ కులం వారినే పెళ్లి చేసుకోవాలనే కఠినమైన నిబంధనలే కుల వ్యవస్థని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుందని అర్థమవుతుంది.


కులం అంటే రక్తసంబంధీకుల సమూహం. సమీప రక్త సంబంధికుల సమూహం కుటుంబమైతే, దూరపు రక్తసం బంధికుల సమూహమే కులం. కులంలోని వ్యక్తులు అంతా దగ్గర లేదా దూర బంధువుల సమూహమే. కులవ్యవస్థ రక్షణ కోసమే అంతర్వివాహాల పద్ధతిని బలవంతంగా రుద్దారు. కులాలున్నంత కాలం కులాంతర వివాలు చేసుకోవడం చాలా కష్టం. కుల ప్రభావం సాధారణమైంది కాదు, ఇది ప్రపంచంలో ఇతర ప్రాంతాలకు వలస పోయేవారు భారతీయ కులవ్యవస్థను ప్రపంచ సమస్యగా మారుస్తారని డాక్టర్ అంబేద్కర్ ఎప్పుడో చెప్పింది మనం ఇప్పుడు చూస్తున్నాం. కులవ్యవస్థను కాపాడేది అంతర్వివాహాలేనని సామాజిక ఉద్యమకారులు, మేధావులు ఎప్పటినుంచో చెబుతూనే వస్తున్నారు.

ఒకే మూలపురుషున్ని కలిగి ఒకే అనువంశిక వృత్తిని పాటిస్తూ అంతర్ వివాహాలు మాత్రమే చేసుకునే ఒకే పురుషునితో చాలామణయ్యే కుటుంబాలు లేదా ఆ బంధుత్వ సధర్మ సమూ హాలనే" కులము అన్నారు. "ముందే నిర్ణయించబడిన సామాజిక అంతస్తుకు మానవుడు తన పుట్టుక ద్వారా మార్చుకోలేనప్పుడు వర్గమే కులం రూపం తీసుకుం టుంది" అని నిర్వచించారు సర్ హెర్బర్ట్ రిస్లే.

దాదాపు ఇదే అభిప్రాయాన్ని మరో విదేశీ సామాజిక శాస్త్రవేత్త ఖేల్కర్ చెప్పాడు.వారి ప్రకారం కులం అంటే రెండు లక్షణాలున్న ఒక సామాజిక సమూహం. 1) కులము సభ్యత్వం ఆ కులంలో పుట్టిన వ్యక్తులకు, ఆ కులంలో పుట్టబోయే వ్యక్తులకు మాత్రమే వర్తిస్తుంది 2)ఒక కులంలోని సభ్యులు అదే కులములో పుట్టని వారిని పెళ్లి చేసుకోకూడదు. తాను ఏ కులములో పుడితే ఆ కులం వారినే పెళ్లి చేసుకోవాలి.

అంబేద్కర్ కూడా కులం ఇంతకాలం అస్తిత్వంలో ఉండటా నికి, ప్రస్తుతం నిలిచి వుండటానికి, భవిష్యత్తులో కొనసాగటానికి అంతర్ వివాహ వ్యవస్థయే కారణం అవుతుందని చెప్పారు. అందుకోసమే ఆయన "బాహ్య వివాహం ఒక నియమమైతే కులమనేది ఉండదు"అంటారు.

"భారతదేశంలో కులాలు" అనే అంబేద్కర్ ప్రఖ్యాత రచన పేజీ 11లో ఈ విషయం స్పష్టంగా చెప్పారు."భారతదేశంలో కులము అంటే జనాభాను ఒక స్థిరమైన విభాగాలుగా, కృత్రిమంగా వేరుచేసి పెట్టి, అవి మళ్లీ ఒకదానితో ఒకటి కలవకుండా అంతర్వివాహాల ద్వారా నిరోధించుటమే దీనికున్న ప్రత్యేక లక్షణము" అని అంటాడు.



భారతదేశ మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ "కుల సమస్యని పరిష్కరించకుండా భారతదేశం పురోగతి సాధించలేదంటారు. ఈ కుల సమస్య పరిష్కారం చేయటానికి ఉన్న ఒకే ఒక మార్గం స్వకుల వివాహాలని నిషేధించడమే. అందుకు స్వకుల వివాహాలను నిషేధిస్తూ చట్టం చేయాలం టాడు"

కుల సమస్య కేవలం వ్యక్తిగత సమస్య కాదు. అది సమాజ సమస్య. కాబట్టి కులాంతర వివాహాలు చేసుకునేవారంతా సామాజిక విప్లవ కారులే. కులాంతర వివాహం తెలిసి చేసుకున్నా, తెలియక చేసుకున్నా, ఆదర్శంగా భావించి చేసుకున్నా, ఆకర్షణతో చేసుకున్నా అది సమాజాభివృద్ధికి తోడ్పడేదే. 2002లో సుప్రీంకోర్టు జస్టిస్ ఖర్జూ కులాంతర వివాహాలు జాతి ప్రయోజనాల కొరకేనని చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు. కానీ, బూజుపట్టిన సనాతన సమాజమంతా కులాంతర వివాహాలు చేసుకున్న వారికి అనేక ఇబ్బందులకు గురిచేస్తోంది. అనేక ఆటంకాలు కలిపిస్తోంది. అమానుషమైన కుల కట్టుబాటుకు భయపడి కుటుంబాలు కూడా వారిని దరిచేరనియ్యవు. కులాంతర వివాహం చేసుకునే వారికి శత్రువులు తల్లిదండ్రులే అవుతున్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారిని అమానుషంగా, నిర్ధాక్షిణ్యంగా చంపుతున్నారు. కులం వెలివేస్తోంది. సమాజం చిన్నచూపు చూస్తోంది. పోలీసు వ్యవస్థ, న్యాయవ్యవస్థ కూడా విశాల దృక్పథంతో ఆలోచించటం లేదు.సనాతన వాదులమని, సంప్రదాయవాదులమని అని చెప్పేవారే నిర్ధాక్షిణ్యంగా వ్యవరిస్తున్నారు, ధర్మం తప్పినట్లుగా భావిస్తున్నారు. ప్రభుత్వం కూడా రక్షణ ఇవ్వడం లేదు.

కుల నిర్మూలన సంఘాలు,కులాంతర -మతాంతర వివాహితుల సంఘాలు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘాలు కుల వ్యతిరేక సంస్థలు కృషి చేస్తున్నారు. అయినా వాటి ప్రభావం చాలా పరిమితమే. ప్రజాసంఘాలు, రాజకీయ సంస్థలు, ప్రభుత్వము ఈ అంశాన్ని ప్రధానమైనదిగా భావించిన ప్పుడే ఈ సమస్య త్వరగా పరిష్కారమవుతుంది. ఇది ఒక వ్యక్తి సమస్య కాదు. వివాహం చేసుకొనేవారి సమస్య కాదు. ఒక కుటుంబం సమస్య కాదు.ఒక కులం సమస్య కాదు. మొత్తం సమాజ సమస్య. కులాంతర వివాహం ఏ రెండుకులాల మధ్య జరిగినా అది సమాజానికి ప్రయోజనమే.

ఇప్పుడు మన భారతీయ సమాజంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారు ఒక పర్సంటేజ్ కూడా ఉండరు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులు గ్రామీణ ప్రాంతాలలో జీవించటం దాదాపు అసాధ్యమే. ఇది కాదనలేని సత్యం. కులం నిర్మూలించాలన్నా, రద్దు చేయాలన్నా, కులరహిత సమాజం ఏర్పాటుకావాలన్నా స్వకుల వివాహావ్యవస్థను తిరస్కరించాల్సిందే. కుల నిర్మూలనకి ఒక దీర్ఘకాలికమైన ప్రణాళిక ఉండాల్సిన అవసరం ఉంటుంది.

ఏ సంస్కరణ అయినా, ఏ ఉద్యమమయినా, ఏ విప్లవం అయినా జయప్రదం కావాలంటే భావజాల రంగంలో జరగాల్సిన సాంస్కృతిక విప్లవం పైలెట్‌లాగా ముందు నడవాలి. పొగ తాగటం, మద్యం సేవించటం, డ్రగ్స్ తీసుకోవడం, దొంగతనం చేయటం తప్పు అని ఏ విధంగా అయితే సమాజం, ప్రభుత్వం ప్రచారం చేస్తుందో అదే విధంగా స్వకులాలలో వివాహాలు కూడా తప్పు అని ప్రచారం జరగాల్సిన అవసరం ఉన్నది. స్వకుల వివాహాల వలన కలిగే నష్టాలని చెబుతూ, కులాంతర వివాహాల ప్రయోజనాలను వివరించేలాగా పాటలు, కథలు, వ్యాసాలు, నాటకాలు, నవలలు తదితర సాహిత్యం ద్వారా కులవివాహాలు తప్పని కులాంతర వివాహాలే ఒప్పని విరివిగా ప్రచారం కావలసిన అవసరం ఉన్నది. అది ప్రజల భావాలలోకి క్రమంగా చొరబడితే అదే భౌతిక శక్తిగా మారుతుంది. కులాంతర వివాహాలు సర్వసాధారణమైతే ఒకటి రెండు జనరేషన్‌లోనే సమాజంలో కులం నిర్మూలించబడు తుంది. ఆ విధంగా కులం రద్దవుతుంది. ఇదే అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మనం తీసుకోవలసిన ప్రతిజ్ఞ. అందుకే స్వకుల వివాహాలను నిరసించుదాం! బహిష్క రిద్దాం!! నిషేధిద్దాం!!! రద్దు చేద్దాం!! అనే నినాదాలు మారు మోగాల్సిన అవసరం ఉన్నది.

## పవర్ ప్లాంట్‌లో పేలుడు..10 మంది దుర్మరణం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం శక్తి జిల్లాలో మంగళవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సింఘితరాయ్‌లోని వేదాంత పవర్ ప్లాంట్‌లో బాయిలర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ దుర్ఘటనలో 10 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 30 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.

వివరాల్లోకి వెళితే.. మంగళవారం మధ్యాహ్నం ప్లాంట్‌లో కార్మికులు విధుల్లో ఉండగా అకస్మాత్తుగా బాయిలర్ ట్యూబ్ పేలిపోయింది. పేలుడు ధాటికి ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన పొగ కమ్మేసింది. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో కార్మికులు భయాందోళనతో పరుగులు తీశారు. సమాచారం అందిన వెంటనే జిల్లా యంత్రాంగం, పోలీసు బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. హుటాహుటిన క్షతగాత్రులను దగ్గర్లోని ఆసుపత్రులకు తరలించారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై విచారణకు ఆదేశించింది. ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాల పాటించడంలో వైఫల్యం జరిగిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రధాని మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ..



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోడీకి బహిరంగ లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్ట వద్దన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని కోరారు. “కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుంది. తక్షణమే ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి. పెంచాలనుకుంటున్న 272 లోక్‌సభ సీట్లలో 50 శాతం అంటే..136 ప్రొరేటా(జనాభా ప్రాతిపదికన), మిగిలిన 50శాతం (136 సీట్లు) రాష్ట్రాల స్థూల ఆర్థికవృద్ధి రేటు ఆధారంగా పునర్విభజన చేయాలి” అని రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సీఎం రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు అంబేద్కర్ నిరంతరం కృషి చేశారని, అణగారిన వర్గాల సంక్షేమం, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన దార్శనికతతో రూపొందించిన రాజ్యాంగం భావి తరాలకు స్ఫూర్తిదాయకమని సీఎం కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన తమ ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు.

## సమ్మె వద్దు.. సమస్యలను పరిష్కరించుకుందాం: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన నిర్ణయం కాదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ బకాయిలైన పీఎఫ్ (రూ. 600 కోట్లు), సీసీఎస్ (రూ. 300 కోట్లు)లను భారీగా తగ్గించామని... 2,978 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని తెలిపారు. 1,134 కారుణ్య నియామకాలు పూర్తి చేశామని, కొత్త ఉద్యోగాల భర్తీ తుది దశలో ఉందని వెల్లడించారు. ఇటీవల 2.1% డీఏ అమలు చేశామని, పీఆర్సీ పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల 90కి పైగా డిపోలు లాభాల్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని వివరించారు. విలీనం, యూనియన్ల గుర్తింపు మినహా మిగిలిన అన్ని అంశాలపై చర్చలకు తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులు సమ్మె ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ‘సంస్థ పరిరక్షణ-ఉద్యోగుల సంక్షేమం-ప్రయాణికుల సౌలభ్యం’ అనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు.

# రాజ్యాంగ నిర్మాత జయంతిని పురస్కరించుకుని న్యాయ్ భోజ్ - సహపంక్తి భోజనం

## కార్యక్రమంలో పాల్గొని సహపంక్తి భోజనం చేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అంబేద్కర్ జయంతి సందర్భంగా సంపత్ భోజన కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు

అమృత తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా టీపీసీసీ ఆదేశాల మేరకు భీంసరి గ్రామంలో నిర్వహించిన న్యాయ్ భోజ్ – సహా పంక్తి భోజనం కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని బాబా సాహెబ్ విగ్రహానికి డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి విశేష సేవలను గుర్తుచేసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కార్తీక్,

మండల అధ్యక్షులు దూబే సంజయ్, డిసిసి ఉపాధ్యక్షులు మాధవ్ పటేల్, దీపక్ రావు, ప్రధాన కార్యదర్శులు దేవిదాస్ చారి, మల్యాల కరుణాకర్, మందాకినీ, సంగీత, సంజయ్ గౌలి, అక్తర్ ఖాన్, పలువురు దళిత, ప్రజా, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆశాజ్యోతి, అణగారిన వర్గాల ఆణిముత్యం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్





అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల ఇస్తున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్

అమృత్ తెలంగాణ తలమడుగు న్యూస్ ఆశాజ్యోతి, అణగారిన వర్గాల ఆణిముత్యం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ కుచులాపూర్ గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ..ప్రపంచ మేధావి, సమ సమాజ నిర్మాత, సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడిన అపర భగీరథుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని తెలిపారు. 135 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నూతన విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రపంచంలో గొప్ప మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ ఎన్నో దేశాలు ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ విగ్రహాన్ని వారి దేశంలో ఆవిష్కరించుకుంటున్నారని తెలిపారు. మనమందరం అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మొట్టె కిరణ్ ,సీనియర్ నాయకులు సింగరి అశోక్ , మేదరి స్వామి , అసోసియేట్ అధ్యక్షులు రాళ్ల బండి శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ కుచలాపూర్ గ్రామ సర్పంచ్ వెంకన్న గారు, ఉప సర్పంచ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# జందాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




అంబేద్కర్ కు పూలమాల వేస్తున్న గ్రామ సర్పంచ్ బత్తుల గంగమ్మ నారాయణ పక్కన అమృత్ తెలంగాణ దినపత్రిక అధినేత సింగిడి అమృత్ దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ బత్తుల గంగమ్మ నారాయణ దృశ్యం

అమృత్ తెలంగాణ: అదిలాబాద్ రూరల్ న్యూస్ ఏప్రిల్ 14 అదిలాబాద్ జిల్లా అదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల గంగమ్మ నారాయణ ఉపసర్పంచ్, పుప్పాల సంతోష్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ మధుకర్ వార్డు మెంబర్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సింగిడి అమృత్ బిజెపి పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పుప్పాల లింగన్న మరియు నాగుల నారాయణ యువ నాయకులు హరిబాబు చిలుకూరి గజానన్ ఎస్సీ సంఘాల నాయకులు కే పోచన్న రామచందర్ దశరథ్ రవీందర్ గంభీర్ అనిల్ సుధాకర్ మహేష్ సునీల్ పెద్దమనుషులు యువకులు మహిళలు, పాల్గొన్నారు ప్రతి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు పలువురు వక్తలు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ గురించి మాట్లాడుతూ సమాజానికి చేసిన సేవలను అందరూ స్మరించుకొని అతని ఆశయాలను కాపాడుతామని ఆయన అడుగుజాడల్లో నడిచి మంచి సమాజాన్ని ఏర్పాటు చేస్తామని , అతను రాసిన రాజ్యాంగాన్ని కాపాడతామని, ఆయన అందరివాడు అని ప్రతి ఒక్క కులానికి రిజర్వేషన్ ఫలాలు అందడానికి ముఖ్య కారకుడు డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అలాంటి యుగపురుషుని ఆశయాలను కాపాడతామని గ్రామ సర్పంచ్ బత్తుల గంగమ్మ తెలిపారు, ఇట్టి వేడుకలలో మహిళలు యువకులు పెద్దలు పిల్లలు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు

# బైంసా పట్టణంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బైంసా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 14 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బైంసా పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, అంబేద్కర్ చేసిన గొప్ప సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు సామాజిక న్యాయానికి పునాది అని పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అలాగే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో చర్చలు జరిపినట్లు వెల్లడించిన ఎమ్మెల్యే, బైంసా పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ. 50 లక్షల నిధులను త్వరలోనే ప్రభుత్వం ద్వార్నా మంజూరు చేయించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బైంసా మున్సిపల్ చైర్మన్ తూము దత్తాత్రి కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు శంకర్ చంద్రే ఉపాధ్యాయ సంఘాల నాయకులు దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు

# అగ్నిమాపక వారోత్సవాల గోడప్రతులు ఆవిష్కరణ

## ఫైర్ సేఫ్టీపై ప్రజల్లో అవగాహన పెంచాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రాలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 14 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గోడప్రతులను ఆవిష్కరించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న వారోత్సవాలను సమర్థవంతంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అగ్నిప్రమాదాల నివారణలో ముందస్తు జాగ్రత్తలు అత్యంత కీలకమని తెలిపారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజల్లో ఫైర్ సేఫ్టీపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు, డెమోలు, శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, అధికారులు శివాజీ, రవి, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగా నిర్మాత,ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవల్ల ఎంపీ ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అంబేద్కర్ చిత్ర పాఠాన్ని దళిత. యువజన సంఘాలసమితి అందజేత



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని షెడ్యూల్ క్యాస్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిదులు పార్లమెంట్ సభ్యులు నాగేష్ శాసన సభ్యులు పాయల్ శంకర్. జిల్లా కలెక్టర్ శ్రీ రాజారిషా జిల్లా అఖిల్ మహాజన్ అధిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ చైర్మన్.ఆదిలాబాద్ పురపాలక చేర్మెన్ అనూష బండారి సతీష్. వైస్ చేర్మెన్ మమ్మద్ రోహిత్. షెడ్యూల్ కులాల జిల్లా అధికారి సునీత మనోహర్ దళిత సంఘాలు,

ప్రతినిధులు బాలశంకర్ కృష్ణ, దుర్గం శేఖర్. ఉరే గణేష్.భీంరాం వాగ్మారె. అల్లూరి బుమన్న.మల్లీయాలా మనోజ్ నక్కారాందాస్. చందన రాజన్న.కౌన్సిలర్ లు బోడిగం శ్రీకాంత్. కృష్ణ. సంజయ్.కడ్డారపు ప్రవీణ్ దర్శనాల నాగేష్. మరెల్లి మల్లేష్.అశోక్ సొగలుసుదర్శన్. నిమ్మల ప్రశాంత్ పక్షాన అందజేశారు

# దేశం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్ : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 14 అమృత్ తెలంగాణ భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, శ్రీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి ఈ ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత : ప్రొ. అర్జున్ రావు కుతాడి

ఏప్రిల్ 14 అమృత్ తెలంగాణ : భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హెరిటేజ్ తెలంగాణ విభాగం, హైదరాబాద్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెరిటేజ్ తెలంగాణ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. డా. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమైందని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను కాపాడుకోవడం మనందరి కర్తవ్యం అని అన్నారు. యువత రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.పి.నాగరాజు, డిప్యూటీ డైరెక్టర్, రాములు నాయక్, నర్సింగ్ నాయక్, ఏడి మల్లా నాయక్, ఓడిఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం..జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి...



బైంసా అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుబీర్ నర్సాపూర్ జి ఏప్రిల్ 14 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ఎస్ జె డబ్ల్యూ హెచ్ఆర్సి తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పందరి మాట్లాడుతూ అంబేద్కర్ యుగపురుషుడని, 1891 ఏప్రిల్ 14 న మధ్యప్రదేశ్ లోని"మోవ్"అనే గ్రామంలో బీమాబాయిదిరాంజీ మకోజి సక్పాల్ అనే దంపతులకు “”అస్పృశ్యత కుటుంబంలో జన్మించాడని, బడికి వెళ్లే వయసులోనే నువ్వు అంటరాని కులానికి చెందిన వాడివి అని దూరంగా ఉండాలంటూ ఆంక్షలు విధించడంతో ఎండలో, తరగతి గదికి బయట తన చదువును కొనసాగించి భారతదేశంలోనే అంటరానితనం కులంలో మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణుడైన అభ్యర్థి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఇట్టి విషయాన్ని గమనించిన బరోడా సంస్థాన రాజు షాయోజీరావు 25 రూపాయల స్కాలర్షిప్ అందించగా అట్టి డబ్బులతో అమెరిక కొలంబియో దేశాలకు వెళ్లి ఎన్నో



కుబీర్ గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలలో భాగంగా:

డిగ్రీలు చదివాడని, అయినప్పటికీ తన దేశంలో అంటరానితనం, అసమానతలు, మూఢనమ్మకాలు లాంటి సాంఘిక దురాచారాలను గమనించి అవమానాలను తన విజయానికి ఒక మెట్టుగా భావించి ముందుకు వెళ్లాడని, ప్రపంచ దేశాలు సైతం గర్వించేలా మన దేశ రాజ్యాంగాన్ని వ్రాశాడని, దేశాన్ని పరిపాలించే నాయకులను ఎన్నుకోవడానికి సామాన్య ప్రజలకు సైతం ఓటు హక్కును తీసుకోవచ్చారని, అటువంటి వజ్రాయుధాన్ని మనం అంబేద్కర్ ఆశయ సాధనాలకై కృషి చేసే విధంగా ఉండాలని, ప్రతి ఒక్కరిలో రాజ్యాంగంపై చట్టాలపై అవగాహన కలిగి ఉంటే బాగుంటుందని,రాజ్యాంగాన్ని సైతం పవిత్ర గ్రంథాలతో సమానంగా చదువుకున్నట్లయితే సమ సమాజం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందూర్ బడా సాయినాథ్, సువర్ణ సర్పంచ్ మల్లేష్, కద్దాల్ సర్పంచ్ గుర్రం రాములు, సోన్ సర్పంచ్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, మాదాపూర్ సర్పంచ్ మల్లేష్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆది, కుబీర్ ఏఎంసీ చైర్మన్ జి.కళ్యాణ్ , కాంగ్రెస్ పార్టీ ముధోల్ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు పలువురు నాయకులు మరియు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఉమ్డే దత్త ప్రసాద్, ఉపాధ్యక్షులు ఉమ్డే భీమ్రావు, కోశాధికారి కస్తూరే పోశెట్టి, సభ్యులు సి.విజయ్, జంగ్మే దత్తాత్రి, దుగ్గే గజేందర్, కస్తూరే ప్రకాష్, సి.హెచ్. గంగాధర్, కస్తూరి రాజు,ఉమ్డే సునీల్, దుగ్గే సునీల్ మరియు పలువురు నాయకులు, యువకులు,మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# గోదూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 14 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గూడూరు గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రాజేష్ ఉపసర్పంచ్, ఓంకార్డి లక్ష్మణ్ పంచాయతీ కార్యదర్శి , కారోబార్ ,వార్డ్ మెంబర్లు అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు పెద్దమనుషులు యువకులు మహిళలు, అంగన్వాడీలు పాల్గొన్నారు ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రతి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు పలువురు వక్తలు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ గురించి మాట్లాడుతూ సమాజానికి చేసిన సేవలను అందరూ స్మరించుకొని అతని ఆశయాలను కాపాడుతామని ఆయన అడుగుజాడల్లో నడిచి మంచి సమాజాన్ని ఏర్పాటు చేస్తామని , అతను రాసిన రాజ్యాంగాన్ని కాపాడతామని, ఆయన అందరివాడు అని ప్రతి ఒక్క కులానికి రిజర్వేషన్ ఫలాలు అందడానికి ముఖ్య కారకుడు డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అలాంటి యుగపురుషుని ఆశయాలను కాపాడతామని తెలిపారు, ఇట్టి వేడుకలలో మహిళలు యువకులు పెద్దలు పిల్లలు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రధానం



విన్నర్ టీం ఎన్టీఆర్ నగర్ కు బహుమతి అందజేస్తున్న దృశ్యం

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 14 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా యువకులకు క్రికెట్ టోర్నమెంట్ ను ముందస్తుగా నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్ గ్రామ సర్పంచ్ తరి రామానుజం గ్రామంలోని రామాలయం ప్రాంగణ క్రీడామైదానంలో క్రికెట్ ఆడించారు. టోర్నమెంట్లో నాలుగు జట్లు పాల్గొన్నాయి. ఫైనల్లో ఎన్టీఆర్ నగర్ జట్టు గాంధీనగర్ జట్లుతలపడయి. టోర్నీలో గెలుపొందిన విన్నర్ ఎన్ టీ ఆర్ నగర్ , రన్నర్ గాంధీ నగర్ వారు నిలువగా అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం బహుమతులు నగదును అందజేశారు. ఈకార్యక్రమంలోయామపుర్ సహకారసంఘ మాజీ చైర్మన్ అంకతి రాజన్న,ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి గుదురు శ్రీకాంత్, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్,మాజీ సర్పంచ్ బుదుత సుదర్శన్,నాయకులు పెంట లింబద్రి,దేశెట్టి రాజరెడ్డి, నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం,రాదరపు దేవదాస్,పుప్పాల నాగేశ్,కోంపెల్లి మహేంధర్ రావు,అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుమ్మల గంగన్న, అలయకమిటీ చైర్మన్ కొబ్బజి లక్ష్మి నర్సయ్య,టోర్నీ ఆర్గనైజర్స్ పట్నం నవీన్ ,లంక సురేష్, కొత్తూరి ఉదయ్ ,చిట్యాల రాజకుమార్,వార్డుల సభ్యులు దోనికెన రాజేశ్, గోపు రాజేంధర్,మాల సంఘ అధ్యక్షులు అసతి నర్పి రాజం,పట్నం రాములు, మాదిగ సంఘ అధ్యక్షులు లంక నరేష్,కోంపెల్లి రాజయ్య, పట్నం లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ జి మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




నర్సాపూర్ జి మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




కుస్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కుస్లీలో అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేస్తున్న సర్పంచ్ నర్వాడి పటేల్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



గొల్ల మాడలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డీజే లతో ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ జి సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, కుస్లీ సర్పంచ్ నర్వాడే ప్రవీణ్ పటేల్, గొల్లమాడ సర్పంచ్ చెన్న వసంత లస్మయ్య, తురాటి సర్పంచ్ బొత్త గౌర శ్యాంసుందర్, చక్కపల్లి సర్పంచ్ సుధాకర్, అర్లీ కే సర్పంచ్ మురళీమోహన్, నందన్ సర్పంచ్ కూన హేమలత, అంజని తాండ సర్పంచ్ శ్రీను, బూరుగుపల్లి సర్పంచ్ అరుణ్ లాల్, బిజెపి నర్సాపూర్ జి మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్, భామ్ని మాజీ సర్పంచ్ దేఓళ్ల పుష్పలత పోశెట్టి, ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్లు అంబేద్కర్ యోజన సంఘం నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు ప్రొసిడింగ్ పత్రాలు అందజేసిన జువ్వడి నర్సింగరావు





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 14 ఇబ్రహీంపట్నం మండలం లోని తిమ్మాపూర్ తండా గ్రామనికి చెందిన భూక్య లావణ్య శేఖర్ ల ఇందిరమ్మ ఇల్లు ని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ప్రారంభించారు.తదనంతరం గ్రామానికి చెందిన 5 ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేంధర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఎస్ సి సెల్ మండల్ అధ్యక్షుడు దూదిగం గంగాధర్ సర్పంచ్ లు శ్రవణ్, బండి రాజేష్,తిమ్మాపురం తండ కాంగ్రెస్ నాయకులు మహిపాల్ నాయక్, ఉప సర్పంచ్ సుధాకర్ నాయక్,వెలముల శ్రీనివాసరావు,తిమ్మని రాములు,ఎలిసే రాజు,పిట్టల వంశీ, వెంకట్ రెడ్డి కనుక జగన్, వల్గొట్ నరేష్ తిమ్మాపురం తండా గ్రామం ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం : మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్





మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 14: ఈరోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కూన గోవర్ధన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశంలో పుట్టడం మన అందరి అదృష్టమని పేర్కొన్నారు. ఆయన ఒక అద్భుతమైన ప్రతిభాశాలి,విజ్ఞాన గని అని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశాన్ని నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు.కార్మికుల హక్కుల పరిరక్షణలో అంబేద్కర్ పాత్ర విశేషమని, పని గంటలను 12 నుంచి 8 గంటలకు తగ్గించేలా కృషి చేసిన దార్శనికుడు అని అన్నారు. ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించి ప్రజలను పాలకులుగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. రాజ్యాంగం ద్వారానే మనకు స్వేచ్ఛ, సమానత్వం, మానవ హక్కులు లభించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ సంగు గంగాధర్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ ,నాయకులు కల్లెడ గంగాధర్,ఎల్కా చేసిన కమలాకర్,సమీర్ సర్కార్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నందన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నందన్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నా సర్పంచ్ కూన హేమలత



బామ్ని బి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) నందన్ ఏప్రిల్ 14 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని నందన్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నందన్ సర్పంచ్ కూన హేమలత, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి : కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్ బాబు

అమృత్ తెలంగాణ ఏప్రిల్ 14: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చేసి దాని స్థానంలో మనుస్మృతి ప్రవేశపెట్టి దేశ ప్రజలందరినీ తిరిగి మధ్యయుగాల కాలంలోకి తీసుకెళ్ళజూస్తున్నారు. మనువాద దుష్ట విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయడమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అర్పించే నిజమైన నివాళి అని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ , విజ్ఞానదర్శిని రాష్ట్ర అధ్యక్షులు బొల్లి ఆదమరాజు, కెవిపిఎస్ సీనియర్ నాయకులు బొల్లి చెన్నయ్య, బాగ్యమ్మలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ సర్కార్ పైకి అంబేద్కర్ విగ్రహాలకు మొక్కుతూ మరో వైపు అంబేద్కర్ ఆశయాలను తొక్కుతుందని విమర్శించారు.

# అంబేద్కర్ భవన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో పంచశీల జెండాను ఎగురవేస్తున్న ఆర్డీవో రత్న కళ్యాణి



జామ్ గురుకుల పాఠశాల విద్యార్థుల ఆటపాటలు






అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఆర్డీవో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 14 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ముందుగా పంచశీల జెండా ఎగురవేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన గావించారు. పలువురు అధికారులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. భారత రాజ్యాంగ రచనలో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేశారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ను మార్గదర్శకంగా తీసుకొని మెరుగైన భారతదేశం నిర్మాణానికి తోడ్పాటు అందించాలని తెలిపారు. పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ జయంతి వేడుకల్లో ఆర్డీవో రత్నకళ్యాణి, ఎస్సీ, బిసి సంక్షేమ అధికారులు దయానంద్, శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, తహసిల్దార్ లు రాజు, ప్రభాకర్, ఇతర అధికారులు, పలువురు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ రాజేశ్వర్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నేటి (ఏప్రిల్ 14, 2026) నుండి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించే కరపత్రాలను ఆయన అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించాలని సూచించారు. వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు, నివారణోపాయాల గురించి ప్రజలకు వివరించే ఉద్దేశంతో ఈ ప్రచురణలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.జయరాం, ఎల్.ఎఫ్.ఎఫ్ టి. సుంగన్న, ఎఫ్.ఎఫ్.టి ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ , ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాల వేస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్ పక్కన జిల్లా కలెక్టర్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ , ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానానికి ఎదగడానికి కారణం బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని పేర్కొన్నారు. రాజ్యాంగం లేకుండా మన భవిష్యత్తును ఊహించలేమని అన్నారు. అంబేద్కర్ కి నిజమైన నివాళి అనేది, ఆయన ఇచ్చిన రిజర్వేషన్లను మించి ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర వెనుకబడిన వర్గాలు అభివృద్ధి సాధించినప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుతం సమాజం కులాల ఆధారంగా విభజించబడటం బాధాకరమని అన్నారు. అదేవిధంగా, ఆదిలాబాద్ కలెక్టర్ ని ఉద్దేశించి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేవలం సబ్ ప్లాన్ నిధులకే పరిమితం కాకుండా, ప్రభుత్వంలోని అన్ని అభివృద్ధి నిధుల్లో సముచిత భాగస్వామ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ ఆదిలాబాద్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 14, 2026: రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, అలీప్ సంస్థ సంయుక్త కార్యదర్శి కవిత రాజేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, రాంప్ ప్రాజెక్టు అధికారి మహమ్మద్ ఖాసీం, చెన్నూర్ మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ వినీత్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ కు 400 కుట్టు మిషన్లను కేటాయించి మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలని, కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, ఇదే తరహాలో భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందని, పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మహిళ రిజర్వేషన్ పొందుపరిచారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు కుటుంబ యజమానిగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డు అందించి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా దాదాపు 3 వేల కోట్ల రుణ సదుపాయం కల్పించి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మిషన్లను అందించడం జరిగిందని, అర్హత కలిగి కుట్టు మిషన్ రానివారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. రుణం పొందిన సంఘాల మహిళలు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మళ్లీ రుణం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, వివిధ రకాల వ్యాపారాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన 15 రోజుల శిక్షణ కార్యక్రమంలో అందించిన శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. అంతకుముందు చెన్నూర్ మండలం సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టి విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటులో భాగంగా సోమనపల్లిలో చేపట్టిన పాఠశాల నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జూనియర్, సీనియర్ విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాలు, అంతర్గత రహదారులు, విద్యుత్ సరఫరా ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పాఠశాల నిర్మాణంలో 3 బదిలీలలో పనులు చేయించాలని, 400 మంది కార్మికులతో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. నిర్మాణానికి కావలసిన సామాగ్రి, ఇసుక ఇతర అన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఈనెల 28వ తేదీ నుండి జూన్ 28వ తేదీ వరకు పాఠశాలకు సంబంధించి అన్ని పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల సముదాయం సంబంధిత పటాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘన్పూర్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామాన్ని సందర్శించి పాలు అభివృద్ధి పనులకు స్థానిక సర్పంచ్ మాడావి రమాదేవి కలిసి భూమిపూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



భూమి పూజ చేస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ సోనాల మండలంలోని ఘన్పూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామాన్ని సందర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, స్థానిక సర్పంచ్ మాడావి రమాదేవి మరియు గ్రామస్తులతో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన ఆడే గజేందర్ దృష్టికి గ్రామస్తులు పలు సమస్యలను తీసుకువచ్చారు తాగునీరు, రహదారులు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను వివరించారు వాటిపై స్పందించిన గజేందర్ ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రజలతో కలిసి పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాడావి రమాదేవి, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు,గ్రామ నాయక్ ,గ్రామ పటేల్, డీసీసీ కార్యదర్శులు లోలపు పోశెట్టి,హరిసింగ్, నాయకులు నరేందర్, యండి సద్దాం,మునేశ్వర్ సోమన్న, బశెట్టి సుదర్శన్, బోయ రాజు తదితరులు ఉన్నారు

# జిల్లాకు నూతనంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన ఆర్.ఎస్. చిత్రు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, పరిపాలనకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన పనుల పురోగతి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విధానాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# "లీసా" నా కెరీర్ లో గుర్తుండిపోయే సినిమా అవుతుంది : హీరోయిన్ అనన్య నాగళ్ల

అమృత్ తెలంగాణ : అనన్య నాగళ్ల హీరోయిన్ గా నటిస్తున్న మూవీ "లీసా". ఈ చిత్రాన్ని వెంకట్ దుగ్గిరెడ్డి (యూఎస్ఏ), రామకృష్ణ ఐలా (యూఎస్ఏ) నిర్మిస్తున్నారు. సౌజన్య నతీష్ రెడ్డి మాసం కోప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. డీవోపీ సతీష్ రెడ్డి మాసం ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే సమకూర్చడం విశేషం. లీసా సినిమాకు జవహర్ లాల్ రాజు దర్శకత్వ వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఆదివారం ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ ఏఎం రెడ్డి మాట్లాడుతూ -- లీసా మూవీ పోస్టర్ చూస్తుంటేనే ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం కలుగుతోంది. అనన్య నాగళ్ల ఈ మూవీలో ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు. డా. నిరంజన్ మాట్లాడుతూ వెంకట్ నాకు మంచి మిత్రుడు. వెంకట్ ఇప్పటికి మూడు చిత్రాలు చేశారు. ఈ సినిమా కూడా ఆయనకు మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ తుమ్మల మధు మాట్లాడుతూ లీసా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ బాగుంది. అనన్య నాగళ్లను చూడగానే వకీల్ సాబ్ సినిమా గుర్తొస్తుంది. ఈ సినిమా కూడా ఆమెకు మంచి పేరు తీసుకొస్తుంది. లీసా చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నటి జాను వర్మ మాట్లాడుతూ ఈ చిత్రంలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. ఇంకా నేను ఈ మూవీ సెట్ లో అడుగుపెట్టలేదు. థర్డ్ షెడ్యూల్ లో జాయిన్ అవుతాను. లీసా చిత్రంలో ఒక మంచి రూల్ లో మీ ముందుకు రాబోతున్నారని తెలిపారు. నటుడు యాదమ్మ రాజు మాట్లాడుతూ లీసా సినిమాలో నేను డ్రైవర్ క్యారెక్టర్ లో నటిస్తున్నా. ఈ సినిమా ఔట్ పుట్ చాలా బాగా వస్తోంది. మూవీ మంచి హిట్ కావాలని అన్నారు. నటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ వెంకట్ దుగ్గిరెడ్డి సినిమా మీద ప్యాషన్ తో అమెరికా నుంచి వచ్చి మూవీస్ చేస్తున్నారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com